జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ‖ సంపుటి:1 ‖ సంచిక: 102 ‖ ఆదివారం ‖ 6-9-2026 ‖ పేజీలు: 8 ‖ వెల 3/-



06 సెప్టెంబర్ 2026 - ఆదివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు శ్రావణ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:06 సూర్యాస్తమయం - సా. 6:22 తిథి దశమి రా. 7:29 వరకు తరువాత ఏకాదశి సంస్కృత వారం భాను వాసరః నక్షత్రం ఆరుద్ర రా. 7:50 వరకు తరువాత పునర్వసు యోగం సిద్ధి ఉ. 9:39 వరకు కరణం వనిజ ఉ. 8:41 వరకు విష్టి రా. 7:29 వరకు వర్జ్యం తె. 5:19 నుండి ఉ. 6:48 వరకు దుర్ముహూర్తం సా. 4:44 నుండి సా. 5:33 వరకు రాహుకాలం సా. 4:50 నుండి సా. 6:22 వరకు యమగండం మ. 12:14 నుండి మ. 1:46 వరకు గుళికాకాలం మ. 3:18 నుండి సా. 4:50 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:30 నుండి తె. 5:18 వరకు అమృత ఘడియలు ఉ. 10:32 నుండి మ. 12:02 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:49 నుండి మ. 12:39 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున



# ఉపాధ్యాయులకు సీఎం భరోసా



## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి హామీ

### తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపు

### పీఆర్సీ, ఇంక్రిమెంట్లతో పాటు అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్న సీఎం

ఉపాధ్యాయులు మరో రెండేళ్లపాటు సహకరించి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్లతో పాటు వారి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



# ప్రపంచ పారా విలువిద్య సిరీస్ ప్రారంభం

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోటీ పోటీలను ప్రారంభించిన అమిత్ షా

### సెప్టెంబర్ 5 నుంచి 9 వరకు పోటీలు

ప్రపంచ పారా విలువిద్య సిరీస్ పోటీలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీలు సెప్టెంబర్ 5 నుంచి 9 వరకు అహ్మదాబాద్‌లో జరగనున్నాయి.

అహ్మదాబాద్, సెప్టెంబర్ 5: దేశ విదేశాల నుంచి పలువురు పారా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ ఈ పోటీలు క్రీడాకారులకు మాత్రమే తరువాయి 2 వ పేజీలో..



# ఎస్సీ, ఎస్టీల రక్షణపై సమీక్ష

### ముఖ్యమంత్రి అధ్యక్షతన హైపవర్ కమిటీ సమావేశం

### అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై చర్చ

### సంక్షేమ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం

### రాష్ట్ర, జిల్లా స్థాయి చర్యలపై సమీక్ష

ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన శనివారం క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్రస్థాయి హైపవర్ పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించారు.

అమరావతి, సెప్టెంబర్ 5: రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిల్లో ఎస్సీ, ఎస్టీలపై జరిగే అత్యా చారాలను అరికట్టేందుకు అమలు చేస్తున్న చర్యలను అధికారులు సమా వేశంలో వివరించారు. అత్యాచారాల నిరోధక తరువాయి 2 వ పేజీలో..

## గుంటూరు నగరపాలక సంస్థలో..

# ‘ఈ-ప్రొక్యూర్మెంట్’ ముసుగులో

# చీకటి దందా?




రాష్ట్ర రాజధాని ప్రాంతానికి అత్యంత కీలకమైన గుంటూరు నగరపాలక సంస్థ (జీఎంసీ)లో టెండర్ల ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. దేశవ్యాప్తంగా పారదర్శక పాలన కోసం అమలు చేస్తున్న ‘ఈ-ప్రొక్యూర్మెంట్’ విధానం గుంటూరు కార్పొరేషన్‌లో మాత్రం తలకిందులవుతోంది. పనుల కేటాయింపులో గోప్యత, కాంట్రాక్టర్ల ఎంపికలో వివక్ష, తెరవెనుక సాగుతున్న రాజకీయ చక్రం స్థానికంగా పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రభుత్వ ఆశయాలకు గండికొడుతూ సాగుతున్న ఈ వ్యవహారంపై ప్రజాధనం కొల్లగొట్టే కుట్ర జరుగుతోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

సాధారణంగా ఏదైనా ప్రభుత్వ సంస్థలో పనులు చేపట్టాలంటే ‘ఈ-ప్రొక్యూర్మెంట్’ పోర్టల్ ద్వారా టెండర్లు ఆహ్వానించడం రాజ్యాంగ బద్ధమైన విధానం.

- బిడ్ దాఖలు చేసిన తర్వాత ఎవరు అర్హత సాధించారు, ఎవరు తక్కువ ధరకు కోట్ చేశారు (ఎ1) వంటి వివరాలు పబ్లిక్ డొమైన్‌లో బహిర్గతం కావాలి.
- గుంటూరు కార్పొరేషన్‌లో మాత్రం టెండర్లు పిలుస్తున్నప్పటికీ, ఫలితాలు ఎవరికీ తెలియకుండా గుట్టుగా ఉంచుతున్నారు.
- కాంట్రాక్టు ఎవరికి దక్కింది, ఏ ప్రాతిపదికన కేటాయించారు, ఎంత శాతం ఎక్సెస్ లేదా లెస్‌తో ఖరారు చేశారనే వివరాలు మిగతా కాంట్రాక్టర్లకే కాక ప్రజలకూ తెలియని విచిత్ర పరిస్థితి నెలకొంది.
- బిడ్లు వేసిన వారికి కనీస రసీదు సమాచారం లేదా - 2 వ పేజీలో..



# కొల్లాపూర్ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### విజయోత్సవ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

### రహదారులు, విద్య, విద్యుత్ రంగాలకు భారీ నిధులు

### మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం

కొల్లాపూర్‌లో నిర్వహించిన విజయోత్సవ సభలో మంత్రి దనసరి సీతక్క, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి పాల్గొన్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుంచారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి విజయోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.



## 22ఏ భూములపై

# మహాధీక్ష

### ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధీక్షలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల సమస్యపై బాధితులకు మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహాధీక్షలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, 22ఏ జాబితా వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు, పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజల భూములను (మిగతా 2వ పేజీలో)

# ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

### నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్న ఆరోపణ

ఖమ్మం, సెప్టెంబర్ 05: రాష్ట్రంలో నిరుద్యోగ యువ తకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నాయకత్వం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత, విద్యార్థులు, పార్టీ నాయకు లు పాల్గొన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెస్ నాయకు లు హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిం చారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది యువత ఆశలను ప్రభుత్వం నిరాశపరిచిందన్నారు.



# నేటి రాశి ఫలాలు

**మేషం:** కొన్ని వ్యవహారాలలో సొంత నిర్ణయాలు అంతగా కలిసిరావు. చేపట్టిన పనులు ముందుకు సాగవు. వ్యాపారాలు సాదాసీదాగా సాగుతాయి. ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు వలన తగిన విశ్రాంతి ఉండదు. కుటుంబ సభ్యులతో స్వల్ప విభేదాలు ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులు వలన నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు.

**వృషభం:** వ్యాపారాలలో ఆశించిన పురోభివృద్ధి కలుగుతుంది. చేపట్టిన పనులలో శ్రమ ఫలిస్తుంది. నూతన వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగాలలో పని ఒత్తిడి నుండి బయట పడగలుగుతారు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కొన్ని వ్యవహారాలలో ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మిధునం:** స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. సన్నిహితులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. దూరపు బంధువుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. విందువినోదాది కార్యక్రమాలకు ఆహ్వానాలు అందుతాయి. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** వ్యాపారపరంగా తీసుకున్నటువంటి నిర్ణయాలు నష్టాలను మిగులుస్తాయి. దూర ప్రయాణాలు వాయిదా వేస్తారు. చేపట్టిన పనులలో శ్రమాధిక్యత పెరుగుతుంది. ఉద్యోగాలలో అధికారుల నుండి సమస్యలు పెరుగుతాయి. వృత్తి వ్యాపారాల్లో తొందరపాటు నిర్ణయాలు పనిచేయవు. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.

**సింహం:** చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఉంటాయి. పనులలో వ్యయప్రయాసలు అధికమౌతాయి. బంధువుల నుంచి ఋణ ఒత్తిడులు అధికమౌతాయి. నిరుద్యోగులకు నిరుత్సాహం తప్పదు. దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపార ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి.

**కన్య:** కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. వివాదాలకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వ్యాపార, ఉద్యోగాలు ఉత్సాహవంతంగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల:** వృత్తి వ్యాపారాలు కొంత నిరాశ పరుస్తాయి. బంధుమిత్రులతో మాటపట్టింపులు ఉంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. ఉద్యోగాలలో అదనపు పని భారం వలన తగిన విశ్రాంతి ఉండదు. నిరుద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో ప్రతిబంధకాలు ఉంటాయి.

**వృశ్చికం:** స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. చిన్ననాటి మిత్రుల నుంచి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. వ్యాపారాలు మరింత అనుకూలిస్తాయి. ఉద్యోగాలలో అధికారుల అనుగ్రహం కలుగుతుంది. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.

**ధనస్సు:** చేపట్టిన పనులు నత్తనడకన సాగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలు వ్యయప్రయాసలతో కాని పూర్తి కావు. వ్యాపారాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. వృత్తి ఉద్యోగాలలో కొన్ని ఇబ్బందులు తప్పవు. బంధుమిత్రుల నుంచి ఒత్తిడులు అధికమవుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ఆప్తుల నుంచి కీలక సమాచారం అందుతుంది. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారమవుతాయి. సంతానానికి నూతన విద్యావకాశాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** ఉద్యోగాలలో ఆశించిన పదవులు పొందగలుగుతారు. వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. వ్యాపారాలలో చికాకులు తొలగుతాయి. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు వింటారు. నూతన వాహనయోగం ఉన్నది.

**మీనం:** వృత్తి వ్యాపారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. నిరుద్యోగ ప్రయత్నాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగాలలో ఇతరుల నుండి ఊహించని సమస్యలు ఎదురవుతాయి. నూతన ఋణ ప్రయత్నాలు అంతగా కలిసిరావు. వాతావరణం గందరగోళంగా ఉంటుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.



## ప్రపంచ పారా విలువిద్య సిరీస్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా అహ్మదాబాద్ నగరానికి కూడా చిరస్మరణీయ ఘట్టంగా నిలుస్తాయని అన్నారు. క్రీడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత క్రీడాకారులు మరింత ప్రతిభ కనబరిచేలా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ క్రీడా కేంద్రంలో కోచింగ్, శిక్షణ సదుపాయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ కేంద్రం భారత క్రీడాకారులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు కూడా ప్రధాన శిక్షణ కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచస్థాయి క్రీడా వాతావరణాన్ని దేశంలోనే అందించడమే లక్ష్యమన్నారు. భారత్ కేవలం క్రీడాకారుల తయారీ కేంద్రంగానే కాకుండా క్రీడా పరికరాల తయారీ, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిలో కూడా కీలక కేంద్రంగా ఎదుగుతుందని అమిత్ షా పేర్కొన్నారు. క్రీడలకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల ఉత్పత్తిలో దేశం వేగంగా పురోగమిస్తోందన్నారు. రానున్న కాలంలో క్రీడా ఇంజినీరింగ్, క్రీడా వైద్య శాస్త్రం రంగాల్లో భారత్ ప్రపంచ నాయకత్వ స్థానానికి చేరుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. క్రీడాకారుల గాయాల చికిత్స, పునరావాస సేవల్లో కూడా దేశం ప్రముఖ కేంద్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఈ రంగాల్లో పరిశోధన, శిక్షణ, ఆధునిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రపంచ పారా విలువిద్య సిరీస్ వంటి అంతర్జాతీయ పోటీలు భారత క్రీడారంగ ప్రతిష్ఠను మరింత పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల ద్వారా క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. దేశంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంలో ఇలాంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.




## 'ఈ-ప్రొక్యూర్మెంట్' ముసుగులో చీకటి దందా?

మొదటి పేజీ తరువాయి

తిరస్కరణకు గల కారణాలు కూడా అధికారులు వెల్లడించడం లేదు.

**మూడు నెలలుగా స్తంభించిన సమాచారం**

గత మూడు, నాలుగు నెలలుగా కార్పొరేషన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనుల కేటాయింపుల్లో తీవ్రమైన అంతర్గత సర్దుబాట్లు సాగుతున్నట్లు ఆధారాలు వెలువడుతున్నాయి. పలువురు కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొంటున్నా, చివరకు పనులు మాత్రం కొందరు ముందస్తుగా నిర్ణయించిన 'ప్రాధాన్యత' వ్యక్తులకే దక్కుతున్నాయి. గతంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కార్పొరేషన్ కార్యాలయంపై దాడులు నిర్వహించి హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, యంత్రాంగం వైఖరిలో మార్పు రాలేదని రుజువవుతోంది.

**ప్రభుత్వ ఆశయాలకు కిందిస్థాయి గండి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, పాలనలో సంపూర్ణ పారదర్శకత ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అమరావతి పరిధిలోని గుంటూరును మోడల్ నగరంగా తీర్చిదిద్దేందుకు ఉన్నత స్థాయి అధికారులు ప్రణాళికలు రచిస్తుంటే, క్షేత్రస్థాయిలో పనిచేసే కొందరు ఉద్యోగులు ఆ లక్ష్యాలను నీరుగారుస్తున్నారు. పైస్థాయిలో పారదర్శకత నినాదాలు వినిపిస్తుంటే, కిందిస్థాయిలో మాత్రం ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై నిధుల మళ్లింపునకు మార్గం సుగమం చేస్తున్నారు. అధికారుల అండదండలు లేకుండా ఇంత పెద్ద ఎత్తున గోప్యత సాధ్యం కాదని కాంట్రాక్టర్ల వర్గాలు బహిరంగంగానే ఆరోపిస్తున్నాయి.

సచివాలయ స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం స్థానిక ఇంజనీరింగ్ విభాగం బేఖాతరు చేస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**లిరాజకీయ రంగు.. జిల్లా వ్యాప్తంగా దుమారం**

ఈ టెండర్ల లొసుగులు కేవలం పాలనాపరమైన లోపాలుగానే మిగలకుండా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీస్తున్నాయి. అమరావతి రాజధాని ప్రాంతానికి ఆనుకుని ఉన్న కీలక నగరం కావడంతో, ఇక్కడి పనుల కేటాయింపులపై స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ వర్గాల జోక్యం విపరీతంగా పెరిగిపోయిందన్నది బహిరంగ రహస్యం.

నిబంధనల ప్రకారం టెండర్ వివరాలను అధికారిక పోర్టల్‌లో ఎందుకు ఉంచడం లేదన్న ప్రశ్నకు ఉన్నతాధికారుల నుంచి నీళ్లనమిలే సమాధానాలే వస్తున్నాయి. ఈ తంతు ఇలాగే కొనసాగితే నాణ్యత లేని పనులతో నగర అభివృద్ధి కుంటుపడటమే కాకుండా ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారే ప్రమాదం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం, విజిలెన్స్ విభాగం తక్షణమే గుంటూరు కార్పొరేషన్‌లో గత కొన్ని నెలలుగా కేటాయించిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలి. తెరవెనుక ఉండి చక్రం తిప్పుతున్న అదృశ్య శక్తులను, వారికి సహకరిస్తున్న అధికారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోకపోతే రాజధాని నగరపాలక సంస్థ ప్రతిష్ఠ మరింత దిగజారడం ఖాయం.

## ఎస్సీ, ఎస్టీల రక్షణపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి

చట్టం సమర్థవంతంగా అమలయ్యేలా తీసుకుంటున్న చర్యలు, కేసుల దర్యాప్తు పురోగతి, బాధితులకు అందిస్తున్న సహాయంపై సమీక్ష నిర్వహించారు. చట్ట అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటి ఫలితాలపై కూడా సమావేశంలో చర్చించారు. విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, గృహ నిర్మాణం, భూముల పరిరక్షణ వంటి అంశాల్లో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్సీ, ఎస్టీలపై వివక్ష, దాడుల ఘటనలను తీవ్రంగా పరిగణించాలని, బాధితులకు వెంటనే న్యాయం అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అన్నారు. చట్టాల అమలుతో పాటు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి. అనిత, జి. సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు చెందిన ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, న్యాయశాఖ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో మరింత సమర్థత సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సమావేశంలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని స్థాయిల్లో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## ఉపాధ్యాయులకు సీఎం భరోసా

కొడంగల్, సెప్టెంబర్ 5 :

భారత మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం, రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల సమస్యల ను పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. విద్యాశాఖ మిగతా శాఖలకు ఆదర్శంగా నిలవాలని, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రెండేళ్ల సమయం ఇస్తే ఉపాధ్యాయులు అడక్కుండానే వారి సమస్యలను సామరస్యంగా పరిష్కరించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని, తెలంగాణ విద్యా రంగ పురోగతిలో వారు కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులంతా పునరంకితం కావాలని సీఎం పిలుపునిచ్చారు. ఇంట్లో సొంత పిల్లల పట్ల చూపే శ్రద్ధనే పాఠశాలల్లోని విద్యార్థుల పట్ల కూడా చూపించాలని సూచించారు. ఉపాధ్యాయులు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేయడం ప్రభుత్వం, రాష్ట్రానికి శుభ సూచకం కాదని పేర్కొన్నా రు. పీఆర్సీ, ఇంక్రిమెంట్లు, ఇతర సర్వీస్ అంశాల్లో ఉపాధ్యాయులు, లెక్చరర్లకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వబోమని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించిన సీఎం, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల బదిలీలను వివాదరహితంగా పూర్తి చేశామని చెప్పారు. జీవో 317 కింద తలెత్తిన సమస్యలను పరిష్కరించామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను కల్పించామని వివరించారు. ఉపాధ్యాయులకు అంతర్జాతీయ స్థాయి అనుభవం కల్పించేందుకు విదేశీ అధ్యయన పర్యటనలు నిర్వహించామని, విద్యా కమిషన్ ఏర్పాటు చేసి కొత్త విద్యా విధానానికి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని సీఎం చెప్పారు. పాలిటెక్నిక్ విద్యను నైపుణ్య విశ్వవిద్యాలయ పరిధిలోకి తీసుకురా వడం ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## కొల్లాపూర్ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

డెస్క్, సెప్టెంబర్ 05 :

కొల్లాపూర్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే రహదారుల అభివృద్ధి కోసం రూ.500 కోట్లు మంజూరు చేశామని, అదనంగా మరో రూ.100 కోట్లతో వివిధ రహదారి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణాలతో అనుసంధానం చేస్తూ రవాణా సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతు న్నాయని చెప్పారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. విద్యుత్ సరఫరాను మరింత బలోపేతం చేయడానికి రూ.50 కోట్లతో పనులు కొనసా గుతున్నాయని మంత్రి వివరించారు. విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలను విస్తరిం చడం ద్వారా రైతులు, గృహ వినియోగదారులు, చిన్న పరిశ్రమలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. జెట్‌పోల్‌లో సుమారు 2,500 మంది విద్యార్థులకు ఉపయోగపడేలా రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఆధునిక విద్యా సదుపాయాలతో విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. మహిళా సంఘాలకు రూ.175 కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, గొర్రె పిల్లలు, నాటుకోడి పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆదాయ వనరులు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి కుటుంబాల అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొల్లాపూర్‌లో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల వరకు ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. యువత సోషల్ మీడియాను కేవలం వినోదానికి మాత్రమే కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు తన కృషి నిరంతరం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

## 22ఏ భూములపై మహాదీక్ష

(మొదటి పేజీ తరువాయి)

నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. 22ఏ సమస్య వల్ల అత్యధికంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలే నష్టపోతున్నారని ఈటల రాజేందర్ అన్నారు. ఈ సమస్య తీవ్రతను తెలియజేయడానికి బాధితులు స్వచ్ఛందంగా బస్సులు ఏర్పాటు చేసుకుని మహాదీక్షకు తరలివచ్చారని పేర్కొన్నారు. నర్సాపూర్ ప్రాంతంలోనే వేలాది మంది రైతుల భూములు ఈ జాబితాలో చేరాయని, ఇది చిన్న సమస్య కాదని స్పష్టం చేశారు. పేదల ఇళ్లు, భూములపై ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఈటల, కుత్బుల్లాపూర్, ఫణిగిరి కాలనీ, గాజులరామారం, అస్మత్‌పేట తదితర ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములు, దశాబ్దాలుగా నివసిస్తున్న స్థలాలు నిషేధిత జాబితాలో చేరడంతో ప్రజల్లో ఆందోళన నెలకొందన్నారు. అధికారులు చట్టాలకు లోబడి పనిచేయాలని ఈటల రాజేందర్ హెచ్చరించారు. ప్రజల హక్కులకు భంగం కలిగించే నిర్ణయాల విషయంలో బాధ్యులపై చర్యలు తప్పవని అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణలో విఫలమైతే భవిష్యత్తులో చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. 22ఏ నిషేధిత జాబితా అనాలోచిత నిర్ణయం కాదని, దానిని ప్రజలపై ఒత్తిడి తీసుకురావడానికి ఉపయోగిస్తున్నారని ఈటల ఆరోపించారు.

శ్వేత

సంపాదకీయం

ఆదివారం 6-9-2026

# విద్యా రంగానికే జీవితం అంకితం

సర్వేపల్లి రాధాకృష్ణ (1888 సెప్టెంబరు 5 – 1975 ఏప్రిల్ 17) 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్–ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్–ఛాన్సలర్‌గా కూడా ఉన్నాడు. రాధాకృష్ణన్ తులనాత్మక మతం, తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు.[1] [2] ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో 1921 నుండి 1932 వరకు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో స్పాల్డింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్న్ రెలిజియన్ అండ్ ఎథిక్స్ కు 1936 నుండి 1952 వరకు తన సేవలనందించాడు.[3] భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు. డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం ఒక రాష్ట్రపతి మాత్రమే కాదు. తన జీవితంలో ఎక్కువ భాగాన్ని విద్యా రంగానికే అంకితం చేసిన నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు, ప్రఖ్యాత తత్వవేత్త. ఆయన అనేక విద్యాసంస్థల్లో తత్వశాస్త్ర బోధకుడిగా పనిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలకు వైస్–ఛాన్సలర్‌గా విశిష్ట సేవలందించారు. ఆ తర్వాత స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్య గురించి ఆయన వ్యక్తపరిచిన ఆలోచనలు నేటికీ ఎంతో ప్రాసంగికమైనవి. గతంలో ఒక ఉపాధ్యాయ దినోత్సవ ప్రసంగంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ డాక్టర్ రాధాకృష్ణన్ సూక్తిని గుర్తుచేసుకుంటూ.. "విద్య యొక్క అంతిమ లక్ష్యం కేవలం సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాదు... మనలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే మానసిక పరిపక్వతను, హేతుబద్ధమైన ఆలోచనా దృక్పథాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే." అని పర్కొన్నారు.

ఈ ఉన్నతమైన ఆలోచనే రాధాకృష్ణన్‌ను ఈ దినోత్సవానికి నిరంతర ప్రేరణగా నిలబెట్టింది. ఆయన దృష్టిలో విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలు లేదా సాంకేతిక నైపుణ్యాలకే పరిమితం కాదుజ.. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి, తార్కిక దృష్టి, బాధ్యతాయుత పౌర భావాలను పెంపొందించడమే నిజమైన విద్య. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, 1948లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ (యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్)ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ దేశంలోని విశ్వవిద్యాలయ విద్య తీరుతెన్నులను కూలంకషంగా పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కీలక మార్పులను సూచించింది. స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఈ నివేదిక ఒక బలమైన పునాదిగా నిలిచింది. విశ్వవిద్యాలయ విద్య నిర్మాణం, బోధనా ప్రమాణాలు, పరిశోధనలు మరియు విద్యా నిర్వహణ వంటి రంగాలపై ఈ కమిషన్ సిఫార్సులు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. తర్వాతి కాలంలో వచ్చిన కొఠారి కమిషన్ నివేదికతో పాటు, రాధాకృష్ణన్ కమిషన్ ఇచ్చిన 1948–49 నాటి నివేదిక దేశ విద్యా విధానాల రూపకల్పనకు మూలస్తంభంగా నిలిచిందని ప్రభుత్వ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత విద్యాసంస్థలకు ఇచ్చే "డీమ్డ్ విశ్వవిద్యాలయాల" హోదా అనే భావన కూడా రాధాకృష్ణన్ కమిషన్ సిఫార్సుల నుంచే ఉద్భవించింది. ఉపాధ్యాయ దినోత్సవం 2026 సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. పాఠశాల విద్యా రంగానికి విశేష సేవలందించిన 48 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 5న ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ పురస్కార గ్రహీతలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మూడు దశల పారదర్శక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు. వీరు దేశంలోని 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, ఆరు కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిధికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాఠశాల విద్య నాణ్యతను పెంచి, తమ బోధన ద్వారా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించేందుకు భారత ప్రభుత్వం 1958లో జాతీయ ఉపాధ్యాయ అవార్డులను ప్రారంభించింది. భారతదేశంలో జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవానికి, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి మధ్య తేడా ఉంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 5న నిర్వహిస్తారు. యునెస్కో ( వివరాల ప్రకారం, 1994 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయుల స్థితిగతులకు సంబంధించి 1966లో ఐక్యరాజ్యసమితికి చెందిన ఐఎల్ఓ , యునెస్కో చేసిన చారిత్రక సిఫార్సులను ఆమోదించిన జ్ఞాపకార్థం దీనిని నిర్వహిస్తున్నారు.

ఈ సిఫార్సుల ద్వారా ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, శిక్షణ, నియామకం మరియు పని పరిస్థితులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలు ఏర్పడ్డాయి. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అనేక పాఠశాలల్లో సీనియర్ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల పాత్రను పోషించి జూనియర్ తరగతులకు బోధిస్తుండగా, ఉపాధ్యాయులు తమ రోజువారీ తరగతి గది బాధ్యతల నుండి కాసేపు విశ్రాంతి తీసుకుని ఈ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ ప్రత్యేక తేదీ భారత దేశపు గొప్ప పండితుడు, తత్వవేత్త, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ముడిపడి ఉంది. ఆయన 1888 సెప్టెంబర్ 5న జన్మించారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే సంప్రదాయం 1962లో ప్రారంభమైంది. రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆయన విద్యార్థులు, అభిమానులు ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. అయితే, ఆయన తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడానికి బదులుగా, బోధనా వృత్తిని మరియు ఉపాధ్యాయ సమాజాన్ని గౌరవించడానికి ఈ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం'గా పాటించాలని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5 న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు.[4][5] అతను తన ముగ్గురు తోబుట్టువులలో రెండవవాడు.[6] వారి కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినది. ఆయన బాల్య జీవితం తిరుత్తణి, తిరుపతిలో గడిచింది. అతని తండ్రి స్థానిక భూస్వామి సేవలో సబార్డినేట్ రెవెన్యూ అధికారి. అతని ప్రాథమిక విద్య తిరుత్తణిలోని కె.వి. హైస్కూల్‌లో సాగింది. 1896లో ఆయన తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ పాఠశాలకు తరువాత వాలాజాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మారాడు.[7] బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన.




## విద్యార్థులు భవిష్యత్తును బంగారు బాటలుగా తీర్చిదిద్దుతున్న
# గురువులు దైవంతో సమానం

**సమాజ ప్రగతికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయులు సేవలు చిరస్మరణీయం, అభినందనీయం**

**భారతరత్న భారత మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వారికి ఘననివాళులు**

**ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



ఏలూరు, సెప్టెంబరు 05: జిల్లా పరిషత్తు సమావేశం మందిరంలో శనివారం భారతరత్న భారత మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లు పూలదండలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రార్థన గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 33 మంది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు, శాలువాలు, పండ్లను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును బంగారుబాటలుగా తీర్చిదిద్దుతున్న గురువులు దైవంతో సమానం అని, గురుపూజా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ఎంతో పవిత్రమైన దినం అని, ఆదర్శ గురువులు భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయులు అన్నారు. ఆదర్శ ఉపాధ్యాయులుగా, ఉపరాష్ట్రపతిగా అనంతరం రాష్ట్రపతిగా పనిచేసి విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు ఈ రోజు పుట్టినరోజుని మనందరం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు జ్ఞానాన్ని అందించి సంఘంలో ఒక గౌరవనీయ వ్యక్తిగా తీర్చిదిద్దడంలో గురువులు పాత్ర అపారమైనదని అన్నారు. విద్యార్థులకు కేవలం చదువు, జ్ఞానం మాత్రమే కాకుండా సమాజంలో జీవించడానికి కావలసిన సోషల్ స్కిల్స్, ధైర్యము, సహనం, ఓర్పు ఇలాంటి ఎన్నో అమూల్యమైనవి మీచేతులు మీదగా విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాపథకాలు విద్యార్థులకు అందించుటలో మీ పాత్ర కీలకం అన్నారు. ప్రతి విద్యార్థికి ఒక్కొక్క ప్రతిభ ఉంటుందని దాన్ని గ్రహించి వారిని విద్యావంతులు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర అమూల్యమైనది అన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చక్కగా తింటున్నారు అంటే ఉపాధ్యాయులు కృషి అభినందనీయమని అన్నారు. బడి మానివేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించడంలో, ప్రత్యేక క్లాసులు నిర్వహించి పదవతరగతిలో మంచి ఫలితాలు సాధించటం ఏలూరు జిల్లా ఉపాధ్యాయులు కృషి చాలా ఉందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించేలా కలిసికట్టుగా కృషిచేద్దామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు విలువలు నేర్పించడం చాలా అవసరమని అన్నారు. క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అందిస్తూ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సేవలు అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత నిబద్ధతతో పనిచేసే స్ఫూర్తి కలుగుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో ఉపాధ్యాయులు వృత్తి ఒక్కటే ఉన్నత గౌరవం పొందేదిగా ఉందన్నారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా, సత్ప్రవర్తన కలిగిన వారీగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. తల్లిదండ్రులు తర్వాత అంతే స్థాయిలో ఉపాధ్యాయులుపై గౌరవం ఉంటుందన్నారు. విద్యార్థి దశలో మంచి కన్నా చెడును త్వరగా గ్రహిస్తారని ఈ విషయాన్ని గమనించి మంచి మార్గం వైపు మళ్ళించాలన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు విషయ పరిజ్ఞానాన్ని నేర్పించి వారు ఆకలింపు చేసుకునేలా గురువులు తీర్చిదిద్దాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి) మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు తర్వాత మనల్ని సరైన మార్గంలో నడిపించేది గురువు ఒక్కరేనని అన్నారు. ఆ గురువుకి మనమందరం కూడా శిరస్సు వంచి నమస్కరించాలని అన్నారు. గురువు అంటే దైవంతో సమానం అని, విద్యార్థికి సరైన నడకని బాటని వేసి మంచి సంస్కృతి సంప్రదాయాలను అలవర్చి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే గురువు పాత్ర చాలా అమోఘమైనదని అన్నారు. మీరు కూడా పిల్లలకి మంచి భవిష్యత్తుపై నిరంతరం శ్రమించాలని, గురువు అంటే దైవం అనే భావం కలిగే విధంగా మీరు ప్రవర్తించాలని కోరారు. విద్యార్థులు ఉన్నస్థితి నుండి ఉన్నతికి తీర్చిదిద్దడంలోనే ఉపాధ్యాయులు పాత్ర కీలకం అని అందుకే మంచి గుర్తింపు పొందుతార న్నారు. మనకు ఎంత ఆధునిక టెక్నాలజీ వచ్చినను మనకు అర్థమయ్యేలా తెలియజేప్పేది గురువేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమ్మ, పరీక్షలు నిర్వహణ సహాయ కమీషనరు ఆర్.ఆశ, ఉప విద్యాశాఖ అధికారులు డా.పి. యస్.సుధాకర్, యన్.రవీంద్ర భారతి, జిల్లా పరిషత్తు, విద్యాశాఖ అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి నుండి టిడిపిలోకి భారీ చేరికలు

## గెలుపే ధ్యేయంగా పనిచేయాలి... మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు

విజయనగరం, సెప్టెంబర్ 5, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సారథ్యంలో బొండపల్లి మండలం మరువాడ కొత్తవలస గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. విజయనగరం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన ఎం కొత్తవలస ఎంపీటీసీ కర్రోతు లక్ష్మీనారాయణమ్మ, మాజీ సర్పంచ్ కర్రోతు జనార్ధన రావు, వైసీపీ యూత్ నాయకులు కర్రోతు మాధవరావు మరియు వారి అనుచరులు 60 కుటుంబాల వారికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరూ రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులను గౌరవించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో, యువ నాయకులు నారా లోకేష్ గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ నియమాలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాల వారికి అండదండలు అందిస్తుందని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, బొండపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాపాక అచ్చం నాయుడు, నంబూరి రాజేష్ (బుజ్జిరాజు), కోరాడ కృష్ణ, ఈదు బిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ శిల్పులు





**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**లివిద్యార్థుల ప్రతిభను గుర్తించి సరైన మార్గంలో నడిపించాలిలి**

**జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**

**జిల్లాలో 90 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం**

విజయనగరం, సెప్టెంబర్ 05: భావి తరాలను తీర్చిదిద్దుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ సాధికారిక శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, తమ శిష్యులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే ఉపాధ్యాయులకు నిజమైన గర్వకారణమని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ సాధికారిక శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలుగు తల్లి, భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి ప్రతి విద్యార్థి ప్రత్యేక వ్యక్తిత్వం, భిన్నమైన ఆసక్తులు, ప్రత్యేక సామర్థ్యాలు కలిగి ఉంటారని, వారి ప్రతిభను గుర్తించి సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఒక విద్యార్థి బలాలను గుర్తించి, "నువ్వు చేయగలవు.. నువ్వు విజయం సాధించగలవు" అంటూ ప్రోత్సహించే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. ఉపాధ్యాయుల ప్రేరణ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది, సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తుందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలకు ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 1,90,000 ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఇటీవల 16,500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు.

తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాలు విద్యార్థుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు తమ పిల్లల విద్యా ప్రగతి, ఆసక్తులు, సామర్థ్యాలు, భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించడంలో ఈ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సేవాభావంతో విద్యార్థుల జీవితాలకు సరైన దిశానిర్దేశం చేస్తూ భావి తరాలను సమర్థులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, మానవ వనరుల వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలో అక్షరాస్యత శాతం చాలా తక్కువగా ఉండేదని, ముఖ్యంగా మహిళల అక్షరాస్యత మరింత వెనుకబడి ఉండేదని గుర్తుచేశారు. విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులు విద్యా రంగాభివృద్ధికి బలమైన పునాదులు వేశారని అన్నారు.

ఉపాధ్యాయులు, విద్యావంతుల కృషితో దేశం హరిత విప్లవం, శ్వేత విప్లవం, సమాచార సాంకేతిక విప్లవాలను సాధించి ప్రపంచానికి తన సామర్థ్యాన్ని చాటిందన్నారు. సమాజాన్ని నాలెడ్జ్ సొసైటీగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ఒకప్పుడు ఉత్తరాంధ్ర ప్రాంతంలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉండేదని, నేడు విజయనగరం జిల్లాను విద్యా రంగంలో ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తూ అనేక మంది ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు.

జిల్లాలో ఈ ఏడాది పదో తరగతిలో సుమారు 92 శాతం ఉత్తీర్ణత సాధించడం ఉపాధ్యాయుల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలలు ఏ ప్రైవేట్ విద్యాసంస్థలకు తీసిపోవని నిరూపించాయని పేర్కొన్నారు.

ప్రతి పాఠశాల విద్యార్థులకు రెండో ఇల్లులాంటిదని, ఉపాధ్యాయులు తమ జీవితంలో అత్యధిక సమయాన్ని విద్యార్థులతోనే గడుపుతారని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల ఆలోచనా విధానం, వ్యక్తిత్వ వికాసంపై ఉపాధ్యాయుల ప్రభావం ఎంతో ఉంటుందని తెలిపారు.

నేటి విద్యార్థులందరూ ఒకే విధమైన ఆసక్తులు, సామర్థ్యాలు కలిగి ఉండరని, ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించాలని సూచించారు. విద్యార్థులతో నిరంతరం మమేకమై వారి ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి మార్గాలను తెలియజేయాలని ఉపాధ్యాయులను కోరారు.



## ఖరగ్‌పూర్ -అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ అలైన్మెంట్ చింతలపూడి మీదుగా మార్చాలి

**ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**

పశ్చిమ బెంగాల్లోని ఖరగ్ పూర్ నుండి -అమరావతి కి అనుసంధానం చేసే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడి మీదుగా అలైన్మెంట్ మార్చవలసిందిగా రోషన్ కుమార్ కోరారు. శనివారం ఉండవల్లి లోని ఆయన నివాసంలో కలిసిన అనంతరం ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతము నాలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసే ఈ హైవే కారిడార్ ఏలూరు జిల్లాలో 111 కిలోమీటర్లు మేర విస్తరించనున్నది. చింతలపూడి ప్రాంతంలో కోల్ గ్యాస్ వెలికితీత పనులు ప్రారంభం అయితే అందుకు సంబంధించిన యంత్ర పరికరాలు, సరుకు రవాణా భవిష్యత్తు అవసరాలకు ఈ ప్రాంతానికి మరో హైవే అవసరమున్నది. ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేని రహదారి అలైన్మెంట్ చింతలపూడి మీదుగా వెళునట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు, ఈ విషయమై స్పందించిన ముఖ్యమంత్రి వర్యులు , కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలియజేశారు.



## అగ్నిమాపక సిబ్బంది అందించే సేవలు ఎనలేనివి

ఏలూరు, సెప్టెంబర్, 5: విపత్తు సమయంలో రాష్ట్ర విపత్తు నివారణ మరియు అగ్నిమాపక దళం సిబ్బంది అందించే సేవలు ఎనలేనివని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చెప్పారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో 80 లక్షల రూపాయల 15వ ప్రణాళిక సంఘం నిధులతో ప్రభుత్వం అందించిన అధిక నీటి సామర్థ్యం కలిగిన వాటర్ బ్రౌజర్ అగ్నిమాపక వాహనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్ర విపత్తు నివారణ మరియు అగ్నిమాపక దళం సిబ్బంది అందించే సేవలతో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా రక్షించుకోగలుతున్నామన్నారు. నూతన వాహనం ద్వారా మరింత మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 7 అగ్నిమాపక కేంద్రాలు ఉన్నామని, 2026 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 135 అగ్ని ప్రమాదాలను నివారించి 2.39 కోట్ల రూపాయల ఆస్తిని అగ్నిప్రమాదాల బారి నుండి రక్షించామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రాఘువులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# పూర్తి భద్రతతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీతో రైతు ఆస్తికి భరోసా

**2027 మార్చికి రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కారం**

**గొడ్డలి పార్టీతో జాగ్రత్తగా ఉండండి, ఆస్తి లాగేసుకుంటారు - మంత్రివర్యులు కొలుసు పార్థసారథి**




చాట్రాయి/నూజివీడు/సెప్టెంబరు:05

చాట్రాయి మండలం చిత్తాపూరు గ్రామంలో లి"మీ భూమి - మీ హక్కు"లి కార్యక్రమంలో భాగంగా రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు లిశ్రీ కొలుసు పార్థసారథిలి పంపిణీ చేశారు. గ్రామంలో 90% పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలినవి త్వరితగతిన పంపిణీ చేయాలని, ఎంత సమయం అయినా మొత్తం పాసుపుస్తకాలు పంపిణీ చేసే వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతుల భూహక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా సర్వే పూర్తయిన ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అధికారుల్లో అలసత్వం, నిర్లక్ష్యం తొలగించడానికి ముఖ్యమంత్రి లిశ్రీ నారా చంద్రబాబు నాయుడులి గారు ప్రతి నెలా ఒక గ్రామానికి వెళ్లి స్వయంగా పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నారని, అదేవిధంగా రాష్ట్ర మంత్రులు కూడా పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. గత పాలకులు చిచ్చుపెట్టి భూ వివాదాలు సృష్టించి, రికార్డులు తారుమారు చేశారని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి భూమి కాజేసేందుకు ప్రయత్నించారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన భూమి రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. "పాసుపుస్తకాల్లో గత పాలకులు తమ ఫోటోలు ముద్రించుకుంటే, మన కూటమి ప్రభుత్వం లిరాజముద్రలి ముద్రించింది. పొలం సరిహద్దు రాళ్లపై కూడా బొమ్మలు ముద్రించుకున్నారు." కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ నల్ల చట్టాన్ని తక్షణం రద్దు చేసి భూమి యాజమాన్య హక్కుల్ని రక్షించామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాన్ని పరిష్కరిస్తూ, భూ రికార్డులను ప్రక్షాళన చేసేందుకు 3 ఏళ్ల సమయం పట్టిందని అన్నారు. రీ-సర్వే చేయడంతో పాటు రైతుల్ని భాగస్వాములను చేసి వివరాలను తనిఖీ చేసి, ఈ-కేవైసీ చేశాకే తప్పులు లేకుండా పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేస్తున్నామని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకంలో గల ్ఖ= కోడ్ ను స్కాన్ చేస్తే పట్టాదారు వివరాలు, భూమి వివరాలు, విస్తీర్ణం, స్కెచ్ మరియు రూట్ మ్యాప్, శాటిలైట్ ఇమేజ్ కూడా చూసుకోవచ్చని మంత్రి రైతులకు వివరించారు. లిరెవెన్యూ సమస్యలకు డెడ్ లైన్:లి లి2027 మార్చి నాటికి రెవెన్యూ సమస్యలన్నీ పూర్తిగా పరిష్కరించాలనిలి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో, గ్రామాల్లో వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు నమ్మరని, మనమంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. లి"గొడ్డలి పార్టీతో జాగ్రత్తగా ఉండండి, ఆస్తి లాగేసుకుంటారు"లి అని ప్రజలను హెచ్చరించారు.



## "ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం"

ఏలూరు జిల్లా, కామవరపుకోట, మండలంలోని ఆడమిల్లి వద్ద ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు "ఉపాధ్యాయ దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మధు ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మధు ప్రసంగిస్తూ తత్వవేత్తగా , ఉపాధ్యాయునిగా, తొలి ఉపరాష్ట్రపతిగా మరియు రెండవ రాష్ట్రపతిగా మనదేశానికి ఎనలేని సేవలు చేశారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడడంతో పాటు ఉపాధ్యాయ వృత్తి విశిష్టత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులంతా కలిసి అధ్యాపకులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, ఇతర అధ్యాపకులు ఎస్ సుశ్యలత, ధారావతు మల్లేష్, ఎం విజయకృష్ణ , పి కల్పన అధ్యాపకేతర సిబ్బంది చంద్రమోహన్, రత్న సిరిలో, కుమార్ రాజాతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గురువుల సేవలు చిరస్మరణీయం

**సమాజంలోని ప్రతి సామాన్య బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించేలా చేయటమే ప్రభుత్వ లక్ష్యం**

**గురువే జ్ఞానానికి మార్గదర్శి -- గురువు చూపిన మార్గమే విద్యార్థి భవిష్యత్తుకు బాట.**

**కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం, సెప్టెంబర్ 5, 2026

విద్యతో విజ్ఞానాన్ని, విలువలతో వ్యక్తిత్వాన్ని అందించి దేశానికి, సమాజానికి భావి పౌరులను తీర్చిదిద్దే మహత్తర బాధ్యత ఉపాధ్యాయులదే అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో "గురుపూజోత్సవ ఆహ్వానం" కార్యక్రమాన్ని శనివారం భీమవరం జె.పి. రోడ్‌లోని ఆనంద్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన విద్య అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని, సమాజాన్ని, చివరకు దేశ భవిష్యత్తును మార్చగలరు అని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించ డంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏ రంగాల పట్ల ఆసక్తి ఉన్నదో గుర్తించి వారిని ఆ రంగాలలో నిష్ణాతులు అయ్యేవిధంగా ప్రోత్సహించి శిక్షణ ఇవ్వాలని అన్నారు. విద్యార్థులకు సాంకేతిక రంగాల వైపు ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా ఉండి ప్రోత్సహించి భవిష్యత్తు అవకాశాలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, గురువుల పట్ల గౌరవభావాన్ని విద్యార్థులు ఎల్లప్పుడూ కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. విద్యార్థుల విజయమే ఉపాధ్యాయుల నిజమైన విజయం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, దేశభక్తి, సామాజిక స్పృహ వంటి లక్షణాలను పెంపొందించాలని పేర్కొన్నారు. ఒక విద్యార్థి భవిష్యత్తుకు తల్లిదండ్రులు పునాది వేస్తే, ఆ విద్యార్థి ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఎప్పటికీ ప్రత్యేక గౌరవం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సభకు అధ్యక్షత వహించిన భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సామాన్య బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులే అని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని అన్నారు. తాను సాధించిన ప్రతి విజయానికి తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్య నేర్పిన గురువులను, కన్న తల్లిదండ్రులను, సమాజాన్ని ఎన్నడు విస్మరించకూడదని హితవు పలికారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, లక్ష్య సాధన వైపు నడిపించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.






## స్థానిక ఎన్నికల్లో వన్ సైడ్ విక్టరీ సాధించాలి

**పార్టీలో చేరిన వారు సమన్వయంతో ముందుకు సాగాలి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**

గంట్యాడ, సెప్టెంబర్ 5: స్థానిక ఎన్నికల్లో వన్ సైడ్ విక్టరీ సాధించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని రామవరం గ్రామంలో శనివారం సొసైటీ మాజీ అధ్యక్షులు పూడి సత్యనారాయణ, శ్యామ్ కుమార్ ల ఆధ్వర్యంలో 58 కుటుంబాల వారు వారి అనుచరులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సీనియర్ నాయకులతో సమన్వయం అవుతూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం పలికారు. వైసీపీ నాయకులు, రామవరం సొసైటీ మాజీ అధ్యక్షులు పూడి సత్యనారాయణ మరియు వారి అనుచరులతో పార్టీలోకి రావడం వలన తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.

## సామాన్య భక్తుల దర్శనానికి పెద్దపీట

**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి**




విజయవాడ: సెప్టెంబర్ 5,2026.

ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా మహోత్సవాలను గతం కంటే మరింత ఘనంగా, భక్తులకు సౌకర్యవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ తెలిపారు. సామాన్య భక్తులే ప్రధానంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని, వారికి సంతృప్తికరంగా అమ్మవారి దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అక్టోబర్ 11 నుంచి 20 వరకు దసరా మహోత్సవాలు.. ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 11 నుంచి అక్టోబర్ 20 వరకు దసరా మహోత్సవాలు--2026 నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం మహా మండపంలోని నాలుగో అంతస్తు సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్ తదితరులు పాల్గొని దసరా ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా ఆధునాతన క్యూ లైన్ల ఏర్పాటు, హోల్డింగ్ ఏరియాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, అదనపు మరుగుదొడ్ల ఏర్పాటు, భక్తుల భద్రత, స్నాన ఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, ప్రసాదాల పంపిణీ, అన్నప్రసాద వితరణ, ట్రాఫిక్ నియంత్రణ, కమాండ్ కంట్రోల్ కేంద్రం, ప్రోటోకాల్ దర్శనాల సమయాల నిర్వహణ, తదితర అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు.



## రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలి

**రాష్ట్ర సర్వే సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 05; భూముల్లో నిర్వహిస్తున్న రీసర్వేల్లో రైతులను భాగస్వాములను చేసేలా ముందుగానే సమాచారం అందించి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ అన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని ఆయన జిల్లా రెవిన్యూ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సమక్షంలో సర్వే జరగడంతో అయన హర్షం వ్యక్తం చేశారు. రీసర్వే లో తప్పులు పునరావృతం కాకుండా పారదర్శకత ఉండేందుకు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సర్వే మొదలు పెట్టేరోజున తప్పనిసరిగా సంబంధిత రైతు లేదా కుటుంబసభ్యులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, సర్వే పూర్తయిన తరువాత డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా సరిహద్దుల నిర్ణయం రైతు సమక్షంలోనే నిర్వహించాలన్నారు. రైతు చేతికి సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందజేసే వరకూ సమాచారం తప్పనిసరిగా అందించేలా చూడాలని జిల్లా సర్వే అధికారి వై మోహన్ రావు ను ఆదేశిం చారు ఈ సందర్భంగా డైరెక్టర్ కుర్మనాథ్ మాట్లాడుతూ. ప్రస్తుతం రాష్ట్రా వ్యాప్తంగా జరుగు తున్నా రీసర్వే లో తప్పులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలన్నిం టినీ పరిష్కరించేందుకు రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించే విధంగా రీసర్వే 2.0 నిర్వహిస్తు న్నామన్నారు. రీసర్వే నిర్వహించిన తరువాత నోటీసు రూపంలో రైతు చూపించిన భూ హద్దుల ప్రకారం భూ వివరాలను తెలియజేయడం, డాక్యుమెంట్లతో సరిపోల్చుకుని నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు.



## ల్యాండ్స్ టైం యాప్ ఉపయోగకరం

**యాప్ వినియోగంతో సమయం ఆదా... మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**

విజయనగరం, సెప్టెంబర్ 5: భూముల కొనుగోలుదారులు, అమ్మకం దారులకు ల్యాండ్స్ టైం యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు ల్యాండ్స్ టైం యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ల్యాండ్స్ టైం యాప్ ద్వారా ప్రజలు ఒకే వేదికపై భూములు, ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్లు మరియు ఇతర ప్రాపర్టీలను సులభంగా అన్వేషించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రాపర్టీ యజమానులు, కొనుగోలుదారులు మరియు రియల్ ఎస్టేట్ రంగంలోని వ్యక్తులను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావడం ఈ యాప్ ప్రధాన లక్ష్యం అన్నారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత డిజిటల్, సులభతరం మరియు పారదర్శకంగా మార్చే దిశగా ల్యాండ్స్ టైం తన ప్రయాణాన్ని ప్రారంభించడం ద్వారా మన ప్రాంత ప్రజలకు సమయం ఆదా అవుతుందన్నారు. ఈ యాప్ మన ప్రాంతంలో ఆవిష్కృతం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రజలకు మేలైన సేవలు అందించడం కోసం లైసెన్స్ కలిగిన సర్వేయర్లను అందుబాటులో ఉంచాలన్నారు. దేశవ్యాప్తంగా గుర్తింపు కలిగిన అన్ని లే అవుట్ల వివరాలను అన్ని భాషలలో అందుబాటులో ఉంచడం వలన యాప్ ను సులభతరంగా ఉపయో గించుకోవచ్చని మంత్రి కొండపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో యాప్ మేనేజింగ్ డైరెక్టర్లు కే రమేష్, ఏ నాని బాబు, ఐ తిరుపతిరావు పాల్గొన్నారు

# డిజిటల్ పరిజ్ఞానంతో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**లిడిజిటల్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటే అపార అవకాశాలులి**

**లి'ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త' లక్ష్యంతో నైపుణ్యాలులిలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





స్వయం సహాయక సంఘాల మహిళలు డిజిటల్, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడంతో పాటు విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు.

ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా పారిశ్రామికవేత్తల కోసం నిర్వహించిన వర్క్‌షాప్ ఆన్ డిజిటల్ అండ్ టెక్నాలజీ అవేర్‌నెస్ ఫర్ ఎస్ హెచ్ జీ ఎంటర్‌ప్రెన్యూర్స్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ హాజరై మహిళలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార రంగంలో డిజిటల్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా ఉత్పత్తుల ప్రచారం, మార్కెటింగ్, కస్టమర్లకు చేరువ కావడం, ఆన్‌లైన్ విక్రయాలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలతో వ్యాపార అవకాశాలు వంటి అనేక ప్రయోజనాలను పొందవచ్చన్నారు. 'ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని, ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం ఉపాధి పొందేవారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళలు తయారుచేస్తున్న ఉత్పత్తులకు నాణ్యత, ప్యాకేజింగ్, బ్రాండింగ్‌తో పాటు డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవడం ద్వారా మరింత పెద్ద మార్కెట్‌ను చేరుకోవచ్చన్నారు.

వర్క్‌షాప్‌లో డీఎక్స్‌ఎడ్జ్ ఏ సీఐఐ

నుంచి రిసోర్స్ పర్సన్ ప్రసన్న, వాల్ మార్ట్ వృద్ధి సంస్థ నుంచి రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, జెమ్ నుంచి రిసోర్స్ పర్సన్ యశ్వంత్ పాల్గొని డిజిటల్ టెక్నాలజీ, ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ సంస్థలకు ఉత్పత్తులు/సేవలను అందించే అవకాశాలు తదితర అంశాలపై మహిళా పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ చిన్నతరహా వ్యాపారాలను మరింత విస్తరించుకుని స్థానిక మార్కెట్ నుంచి జాతీయ స్థాయి మార్కెట్ వరకు తమ ఉత్పత్తులను తీసుకెళ్లేలా ఈ వర్క్‌షాప్ దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో డీఆర్ డీఏ పీడీ ఏఎన్వి నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.



## మదర్ తెరిసా సేవలు యుగయుగాల పాటు స్ఫూర్తిదాయకం

### ఫాతిమా నగర్‌లో మదర్ తెరిసా విగ్రహానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాళి

### మానవ సేవే మహోన్నత ధర్మమని పిలుపు

**హనుమకొండ, సెప్టెంబర్ 05, :**

మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని ఫాతిమా నగర్‌లో ఉన్న ఆమె విగ్రహం వద్ద శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మదర్ తెరిసా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని పేదలు, నిరుపేదలు, అనాథలు, నిరాశ్రయులు, అభాగ్యుల కోసం మదర్ తెరిసా చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఆమె తన జీవితమంతా సేవా కార్యక్రమాలకే అంకితం చేశారని కొనియాడారు. స్వార్థరహిత సేవకు మదర్ తెరిసా నిలువెత్తు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా బాధలో ఉన్న ప్రతి మనిషిని ఆదుకోవడమే ఆమె లక్ష్యమని తెలిపారు. ఆమె చూపిన సేవా మార్గం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మదర్ తెరిసా ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. మానవతా విలువలను పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మదర్ తెరిసా జీవిత విశేషాలు, ఆమె చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి పలువురు వక్తలు వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మత పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మదర్ తెరిసా సేవలను స్మరించుకుంటూ ఆమె ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు.




## బీఫామ్‌ల బంధనాలు తెంచి.. బీసీ ఉద్యమానికి నాయకత్వం వహించాలి

### కొండా దంపతులకు రాష్ట్రస్థాయి బీసీ ఉద్యమాన్ని నిర్మించే సత్తా ఉంది

### రెండు కోట్ల బీసీలను ఏకం చేసే బాధ్యత స్వీకరించాలి

### బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ పిలుపు

**హైదరాబాద్: సెప్టెంబర్ 6, :**

రాజకీయ పార్టీల బీఫామ్‌ల కోసం ఎదురుచూస్తూ బీసీలు తమ రాజకీయ భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టే పరిస్థితికి ఇకనైనా ముగింపు పలకాలని బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు, ప్రజాబలం సంపాదించిన కొండా కుటుంబం బీసీల స్వతంత్ర రాజకీయ ఉద్యమ నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా బీసీల ఓట్లతో అధికారాన్ని సాధిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో బీఫామ్‌లు ఇచ్చి కొద్దిమంది బీసీ నాయకులను తమ పరిధిలోనే నిలిపివేస్తున్నాయని విమర్శించారు. బీఫామ్ కోసం నాయకత్వాన్ని తాకట్టు పెట్టడం కాకుండా.. బీసీల భవిష్యత్తు కోసం రాజ్యాధికారాన్ని లక్ష్యంగా చేసుకునే రాజకీయ ఉద్యమం అవసరమని అన్నారు. జనాభాలో అత్యధిక శాతంగా ఉన్నప్పటికీ బీసీలు తమ సంఖ్యకు తగిన రాజకీయ అధికారాన్ని పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ఇతర పార్టీలలో పదవుల కోసం ఎదురుచూడటం ద్వారా కాకుండా, బీసీలు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదిగినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర రాజకీయాల్లో కొండా కుటుంబానికి ప్రత్యేకమైన ప్రజాబలం, గుర్తింపు, పోరాట చరిత్ర ఉన్నాయని జానయ్య యాదవ్ పేర్కొన్నారు. కొండా దంపతులు ప్రస్తుత రాజకీయ పరిమితులను అధిగమించి రాష్ట్రవ్యాప్తంగా బీసీలను సంఘటితం చేసే బాధ్యతను స్వీకరిస్తే అది తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని అన్నారు. “బీసీలు ఎవరో ఇచ్చే బీఫామ్ కోసం ఎదురుచూసే స్థాయి నుంచి.. బీఫామ్‌లు ఇచ్చే రాజకీయ శక్తిగా ఎదగాలి. రెండు కోట్ల బీసీల రాజకీయ శక్తిని ఒకే వేదికపైకి తీసుకురావాలి. ఆ ఉద్యమానికి కొండా దంపతులు నాయకత్వం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలు వారి వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నారు” అని ఆయన పేర్కొన్నారు. కులాలు, వృత్తులు, సంఘాల పేరుతో విడిపోయిన బీసీలంతా తమ మధ్య ఉన్న అంతరాలను పక్కనపెట్టి ‘బీసీ రాజ్యాధికారం’ అనే ఉమ్మడి లక్ష్యంతో ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని జానయ్య యాదవ్ అన్నారు.

# 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్ ప్రారంభం

### 5.8 కిలోమీటర్ల పొడవైన విద్యుత్ లైన్‌కు విద్యుత్ సరఫరా ప్రారంభం

### బందనకల్, మొయిన్‌కుంట సబ్‌స్టేషన్లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సౌకర్యం

### విద్యుత్ సరఫరా విశ్వసనీయత పెంపునకు కీలక అడుగు

### అంతరాయాల సమయంలో వేగవంతమైన పునరుద్ధరణకు అవకాశం



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5, :**

విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరో కీలక అడుగు వేసింది. సిరిసిల్ల డివిజన్‌లో 5.8 కిలోమీటర్ల పొడవైన 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్‌కు శనివారం విజయవంతంగా విద్యుత్ సరఫరా ప్రారంభించారు. ఈ లైన్ ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్యం పెరగడంతో పాటు వినియోగదారులకు మరింత స్థిరమైన సేవలు అందే అవకాశం ఏర్పడింది. కొత్తగా ప్రారంభించిన ఈ ఇంటర్ లింకింగ్ లైన్ ద్వారా 33/11 కేవీ బందనకల్ సబ్‌స్టేషన్, 33/11 కేవీ మొయిన్‌కుంట సబ్‌స్టేషన్‌లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఏదైనా సాంకేతిక లోపం లేదా విద్యుత్ అంతరాయం తలెత్తిన సందర్భంలో ఈ ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సరఫరాను కొనసాగించే వీలుండటంతో వినియోగదారులకు ఇబ్బందులు తగ్గనున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పంపిణీ సంస్థలు మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ఈ ఇంటర్‌లింకింగ్ లైన్ వల్ల నెట్‌వర్క్ సౌలభ్యం మరింత మెరుగుపడటంతో పాటు భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్ పెరిగినా సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు సరఫరా పునరుద్ధరణకు ఎక్కువ సమయం పట్టకుండా ఉండేందుకు ఇటువంటి ప్రాజెక్టులు దోహదపడతాయని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు వల్ల లోపాలను గుర్తించడం, మరమ్మతులు పూర్తి చేయడం, తిరిగి సరఫరా ప్రారంభించడం వేగవంతమవుతుందని వివరించారు. దీంతో గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో విశ్వసనీయత పెంపు, నిరంతర సరఫరా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ పలు కార్యక్రమాలు చేపడుతోంది. కొత్త లైన్ ప్రారంభం కూడా అదే దిశగా చేపట్టిన కీలక చర్యగా అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు అవసరమైన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సిరిసిల్ల డివిజన్‌లో ప్రారంభమైన ఈ 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్ విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌కు అదనపు బలాన్ని చేకూర్చనుంది. విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, అంతరాయాలను తగ్గించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు విద్యుత్ రంగంలో మరో ముందడుగుగా నిలవనుంది.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మేడి కృష్ణ మాదిగ

### ఏకగ్రీవంగా నూతన మండల కమిటీ ఎన్నిక

**సూర్యాపేట: సెప్టెంబర్ 6 :**

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మేడి కృష్ణ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని నెమ్మికల్ అబ్బోజు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు, మండల ఇన్‌చార్జి యాలమర్తి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనతో దళిత సమాజంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్గత



అసమానతల పరిష్కారానికి మార్గం ఏర్పడిందన్నారు. వర్గీకరణ ఫలాలు అట్టడుగున ఉన్న ప్రతి కుటుంబానికి అందేలా ఎమ్మార్పీఎస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సామాజిక న్యాయం, మాదిగల హక్కుల సాధన కోసం ప్రజల్లోకి వెళ్లి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. నూతన కమిటీలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మేడి కృష్ణ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా వీరమల్ల నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా బొల్లెపాక మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి గంగరాజు మాదిగ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నవిల వెంకటేష్ మాదిగ, ఎడవల్లి నరేందర్ మాదిగ, బొడ్డు వేణు మాదిగ, కోశాధికారిగా నాగరాజు మాదిగ ఎన్నికయ్యారు. ఆరంభ పృథ్వీరాజ్ మాదిగ, ములకలపల్లి వెంకన్న మాదిగ, బొలెపాక అంజి మాదిగ, కుసనపెల్లి దామోదర్ మాదిగతో పాటు యాదయ్య మాదిగ, బొజ్జ నరేష్ మాదిగ, పుల్లూరి మహేష్ మాదిగ, బచ్చల గురుసాయి మాదిగ, ఇరుగు కృష్ణ మాదిగ, కలకోట్ల సతీష్ మాదిగ తదితరులు వివిధ బాధ్యతలకు ఎన్నికయ్యారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక డ్రా పారదర్శకంగా నిర్వహణ

### జిల్లా కలెక్టరేట్‌లో డ్రా ప్రక్రియ నిర్వహణ

### పెద్ద స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం

### వీడియో చిత్రీకరణతో నిబంధనల మేరకు ఎంపిక

**జనగామ, సెప్టెంబర్ 05, :**

జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డ్రా కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు. డ్రా ప్రక్రియను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం చేశారు. జనగామ మున్సిపాలిటీతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తూ ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికను జిల్లా స్థాయి కమిటీ సమక్షంలో నిర్వహించారు. డ్రా ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి దశను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో కొనసాగించారు. ఎంపిక ప్రక్రియ మొత్తం వీడియో చిత్రీకరణతో ఇన్-కెమెరా విధానంలో నిర్వహించబడింది. భవిష్యత్తులో ఎటువంటి సందేహాలు, అభ్యంతరాలకు తావు లేకుండా అన్ని చర్యలను రికార్డు చేసినట్లు అధికారులు వెల్లడించారు.



ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి న్యాయం జరిగేలా వ్యవస్థను రూపొందించి అమలు చేసినట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న డబుల్ బెడ్‌రూమ్ పథకంలో పారదర్శకత, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తున్నామని అధికారులు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రజల సమక్షంలో నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

## గురువులకు విద్యార్థుల ప్రేమాభిషేకం

### సాయి గ్రామర్ స్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవం

**చిలుకూరు, సెప్టెంబర్ 5 :**

అక్షరాలు నేర్పి జీవితానికి దారి చూపే గురువుల పట్ల విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. గురువు అందించిన జ్ఞానమే తమ భవిష్యత్తుకు వెలుగు బాటని చాటుతూ చిలుకూరు మండల కేంద్రంలోని సాయి గ్రామర్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన గురుపూజోత్సవంలో ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులును ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవాభిమానాలను వ్యక్తం చేయడంతో పాఠశాలలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థికి పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది, సమాజానికి బాధ్యతగల పౌరుడిగా మలిచే గొప్ప బాధ్యత గురువుపై ఉంటుందన్నారు.

# 445 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు డ్రా

### దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో లబ్ధిదారుల ఎంపిక

### పారదర్శకంగా డ్రా పద్ధతిలో కేటాయింపులు

### వెయిటింగ్ లిస్ట్‌లను కూడా ఖరారు చేసిన అధికారులు

**జనగామ, సెప్టెంబర్ 05, :**

జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో దేవరుప్పుల, కొడకండ్ల మండలాల పరిధిలో నిర్మించిన 445 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం శనివారం డ్రా పద్ధతిలో పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ ఆధ్వర్యంలో బెంచ్-2 ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రజాప్రతినిధుల జాబితా, ప్రజావాణి దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల ఎల్-2 జాబితాలను పరిగణనలోకి తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేశారు. కొడకండ్ల మండలంలోని కొడకండ్ల గ్రామంలో మొత్తం 182 మంది అర్హుల జాబితా సిద్ధం చేయగా, అందులో 50 రెండు పడక గదుల ఇళ్లకు డ్రా నిర్వహించి 50 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదనంగా 10 మంది వెయిటింగ్ లిస్ట్‌లో



చోటు దక్కించుకున్నారు. అలాగే నరసింగాపూర్ గ్రామంలో 25 ఇళ్లకు 25 మంది, రామవరం బీసీ కాలనీలో 15 ఇళ్లకు 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ ప్రక్రియ మొత్తం ప్రజల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించబడింది. దేవరుప్పుల మండల పరిధిలోని ఇటిక్యాలపల్లి, ధర్మాపూర్, కోల్కొండ, కామారెడ్డిగూడెం, చిన్నమడ్డూర్, కడవెండి, పడమటితండా, రాజీవ్‌నగర్, రాంబోజిగూడెం, రామరాజపల్లి, ధరావత్ తండా, సింగరాజుపల్లి, అప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు కూడా డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. గ్రామాల వారీగా 2 నుంచి 49 ఇళ్ల వరకు కేటాయింపులు చేపట్టగా, ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా వెయిటింగ్ లిస్ట్‌లను కూడా ఖరారు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ప్రజాప్రతినిధుల సిఫార్సులు, ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల ఎల్-2 జాబితాలను ప్రామాణికంగా తీసుకున్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సమాన అవకాశాలు కల్పించేందుకు డ్రా పద్ధతిని అనుసరించామని అధికారులు తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ఎటువంటి వివక్షకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించాలనే లక్ష్యంతో డబుల్ బెడ్‌రూమ్ గృహాల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు త్వరలోనే ఇళ్లను స్వీకరించేలా తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరాం, దేవరుప్పుల తహసీల్దార్ అహ్మద్, కొడకండ్ల తహసీల్దార్ అనిల్ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియను పరిశీలించిన అధికారులు ప్రజల్లో విశ్వాసం పెంచే విధంగా డ్రా నిర్వహించామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో రూ.70 వేల కోట్ల ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్

## హైదరాబాద్‌లో 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ క్యాంపస్

## 250 ఎకరాలకు పైగా విస్తరించనున్న మౌలిక సదుపాయాలు

## తెలంగాణకు ప్రపంచ ఏఐ కేంద్రంగా గుర్తింపు: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 5, :**

తెలంగాణలో భారీ పెట్టుబడులకు మరో కీలక ప్రాజెక్ట్ దక్కింది. టీసీఎస్‌కు చెందిన హైపర్‌వాల్ట్ సంస్థ హైదరాబాద్‌లో 1 గిగావాట్ సామర్థ్యంతో భారీ ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. 250 ఎకరాలకు పైగా విస్తరించే ఈ ప్రాజెక్ట్‌లో హైపర్‌వాల్ట్ మరియు భాగస్వామ్య సంస్థలు కలిపి రూ.70 వేల కోట్ల వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా అత్యాధునిక కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను వినియోగిస్తున్న అంతర్జాతీయ సంస్థలు, హైపర్‌స్కేలర్లు, ప్రపంచ స్థాయి కంపెనీలకు అవసరమైన కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత సుమారు 7 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడనున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దీనిని తెలంగాణకే కాకుండా దేశానికి కూడా చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. "హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ ఏఐ విప్లవంలో ముందంజలో ఉందని ఈ ప్రాజెక్ట్ నిరూపిస్తోంది. ఈ దశాబ్దం కృత్రిమ మేధ సాంకేతికతదే. ఏఐ మోడళ్లు, కంప్యూటింగ్ సామర్థ్యం ప్రజా మౌలిక సదుపాయాలుగా మారుతున్న సమయంలో అవి తెలంగాణలో ఉండటం రాష్ట్రానికి ప్రత్యేక ప్రయోజనం కల్పిస్తుంది" అని సీఎం పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా మరోసారి నిలిచిందన్నారు. ప్రపంచ స్థాయి సంస్థల అవసరాలకు అనుగుణంగా వేగంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంతో తెలంగాణ ఈ ప్రాజెక్ట్‌ను సాధించగలిగిందని తెలిపారు. ఈ ఒప్పందానికి పునాది ఈ ఏడాది దావోస్ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌ల మధ్య జరిగిన చర్చలతో పడిందన్నారు. టీసీఎస్ సీఈవో కే. కృతివాసన్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ప్రతిభ, మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం ప్రపంచ వినియోగదారులకు సేవలందించేందుకు అనువుగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. హైపర్‌వాల్ట్ ఎండీ, సీఈవో దీపేశ్ నందా మాట్లాడుతూ భవిష్యత్తు ఏఐ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో ఈ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గ్రీన్ ఎనర్జీ, నీటి సంరక్షణ సూత్రాలను పాటిస్తూ నిర్మించనున్న ఈ క్యాంపస్ పూర్తయితే దేశంలోనే అతిపెద్ద, అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాల కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. దీంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ దేశ ఏఐ, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో కీలక కేంద్రంగా మరింత బలపడనుంది.



# తీజ్ ఉత్సవాల్లో కలెక్టర్ సందడి

### హర్కాపూర్ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షిషా

### అధికారులతో కలిసి సంప్రదాయ నృత్యం

**ఇంద్రవెల్లి, :**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని హర్కాపూర్ తండా గ్రామంలో శనివారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి. వేడుకల సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా గ్రామస్తులతో కలిసి తీజ్ పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగకు సంబంధించిన ఆచారాలను ఆసక్తిగా పరిశీలించిన కలెక్టర్ స్థానికులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ సంప్రదాయ నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక యువత, మహిళలతో కలిసి నృత్యం చేస్తూ ఉత్సాహాన్ని నింపారు. కలెక్టర్ పాల్గొనడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. తీజ్ ఉత్సవాలు ఆదివాసీ సమాజంలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన పండుగ అని అధికారులు తెలిపారు. కుటుంబ సౌఖ్యం, శ్రేయస్సు కోసం ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ ఉత్సవాలు సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాధన, అదనపు డీఎంహెచ్‌వో మనోహర్, డీఆర్డీవో రవీందర్, ప్రోగ్రామ్ అధికారి సుమలత, సర్పంచ్ రోహిదాస్, పిరమల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టాప్ టీబీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్లు కూడా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్న ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. సంప్రదాయ కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తీజ్ ఉత్సవాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయని స్థానికులు పేర్కొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

### ఉట్నూరులో గురుపూజోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షిషా

**ఉట్నూర్, :**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్‌సీ భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి, గిరిజన ప్రాంతాల్లో విద్యా విస్తరణకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడంలో గురువుల పాత్ర అమూల్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించారు. కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీవో మంద మకరంద్, సబ్ కలెక్టర్ ప్రణయ్ కలిసి ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే శాలువాలు కప్పి జ్ఞాపికలు బహూకరించి వారి సేవలను గౌరవించారు. ఉపాధ్యాయుల అంకితభావం వల్లే విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు అశోక్, సహాయ ప్రాజెక్టు అధికారి భాస్కర్, ఉమ్మడి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల పనులపై సమీక్ష

### టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమైన ఎంఎంసీ కమిషనర్

**మల్కాజిగిరి, :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఎంసీ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. హెచ్‌జీసీఎల్, ఆర్‌అండ్‌బీ, ఎంఎంసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమావేశంలో సమీక్షించారు. ప్రతి ప్రాజెక్టు ప్రస్తుత స్థితి, పనుల పురోగతి, ఎదురవుతున్న సవాళ్లపై అధికారులు వివరాలు సమర్పించారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. భూసేకరణ అవసరమయ్యే ప్రాజెక్టులపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. సంబంధిత భూయజమానులతో చర్చలు వేగవంతం చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. హెచ్‌జీసీఎల్, రోడ్లు-భవనాల శాఖ, మున్సిపల్ విభాగాల అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయని చెప్పారు. అవసరమైన చోట వెంటనే నిర్ణయాలు తీసుకుని అమలు చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో నిరంతర పర్యవేక్షణ, క్రమానుగత సమీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి పనిపై క్షేత్రస్థాయిలో ఫాలోఅప్ చేస్తూ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని చెప్పారు.



# కాంగ్రెస్ శ్రేణుల దాడిపై ఫిర్యాదు

### కేయూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అరూరి రమేష్

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

### విద్యార్థుల ర్యాలీపై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే

**వరంగల్, సెప్టెంబర్ 6, :**

కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కేయూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం కేయూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అరూరి రమేష్ సీఐ రవికుమార్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. విద్యార్థులతో కలిసి శాంతియుతంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై దాడి జరగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఘటనలో పాల్గొన్న వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, నిరసన కార్యక్రమాలపై దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఘటనపై విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు అరూరి రమేష్‌కు మద్దతుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.






# బాకీ కార్డులతో కాంగ్రెస్‌పై నిరసన

### ఐజలో భారీ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే విజయుడు

### హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శ

**ఐజ, :**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఐజ మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల హామీలు నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే విజయుడు, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజల మద్దతు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, జాబ్ క్యాలెండర్ విడుదల వంటి కీలక అంశాల్లో యువతకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని ఆరోపించారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం వమ్ము చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన 'బాకీ కార్డులు' పంపిణీ చేసినట్లు విజయుడు తెలిపారు. ఎన్నికల హామీలు, వాటి అమలు స్థితి గురించి ప్రజలకు అవగాహన కల్పించామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాల కల్పనలో జాప్యం జరుగుతోందని విమర్శించారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీ సందర్భంగా పార్టీ నాయకులు, విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రభుత్వ విధానాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని వారు కోరారు. రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలే కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుందర్ రాజు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగానే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి సైతం భూములను అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. నిషేధిత భూసమస్యలపై ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి దోచుకుంటోంది. భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారు. 22ఏ కింద తమ భూములు ఉన్నాయని చాలామందికి తెలియదు. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా దోచుకుందో అందరికీ తెలుసు. రాష్ట్రాన్ని స్థిరాస్తి వ్యాపారంగా మార్చారు.

# చంద్ర సిద్ధార్థ్ వినూత్న ప్రయోగం!

హైదరాబాద్, సెప్టెంబర్ 05 :

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన కథలను తెరకెక్కిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు చంద్ర సిద్ధార్థ్ మరో వినూత్న ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'ఆ నలుగురు', 'మధుమాసం', 'అందరి బంధువయా', 'ఆటగదరా శివా' వంటి విభిన్న చిత్రాలతో మెప్పించిన ఆయన.. తాజాగా అత్యంత ఆసక్తికరమైన కథాంశంతో రూపొందిన మానసిక ఉత్కంఠభరిత చిత్రానికి దర్శకత్వం వహించారు. 'ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు' అనే సుదీర్ఘమైన పేరుతో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. 'ఎ ఫర్‌బిడెన్ రాగ ఫ్రమ్ ఎ ఫర్‌బిడెన్ సాగా' అనే ఉపశీర్షికతో రూపొందిన ఈ చిత్రాన్ని ఫిల్మోత్సవ్ పతాకంపై చంద్ర సిద్ధార్థ్ స్వయంగా నిర్మించారు. భారతీయ చలనచిత్ర చరిత్రలోనే అత్యంత పొడవైన పేరుతో వస్తున్న చిత్రాల్లో ఇది ప్రత్యేకంగా నిలుస్తుందని చిత్రబృందం చెబుతోంది. పేరుతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ చిత్రం.. కథ, సంగీతం, మానసిక శాస్త్రానికి సంబంధించిన అంశాల విషయంలోనూ కొత్తదనాన్ని అందించనుందని తెలుస్తోంది.






# రజినీ 'ధర్మన్'కు ఫుల్ స్పీడ్!

సూపర్‌స్టార్ రజినీకాంత్ వరుస సినిమాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న క్రేజీ చిత్రాల్లో 'ధర్మన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'జైలర్ 2' తర్వాత రజినీకాంత్ హీరోగా నటిస్తున్న ఈ మాస్ యాక్షన్ చిత్రానికి యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. సరికొత్త కథాంశంతో పాటు రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం 'ధర్మన్' చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే రెండో షెడ్యూల్‌ను కూడా చిత్రబృందం పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా చిత్రీకరణకు సంబంధించిన ఓ ప్రత్యేక ప్రచార దృశ్యాన్ని విడుదల చేయడంతో సినిమాపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. రజినీకాంత్‌ను దర్శకుడు అశ్వత్ మారిముత్తు తనదైన శైలిలో ఎలా చూపించబోతున్నారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇక సినిమా చిత్రీకరణ విషయంలో దర్శకుడు అశ్వత్ అనుసరిస్తున్న వేగం కోలీవుడ్ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సాధారణంగా ఒక సన్నివేశం లేదా షెడ్యూల్‌ను పూర్తి చేయడానికి నాలుగు రోజులు ప్రణాళిక రూపొందిస్తే.. అశ్వత్ దానిని కేవలం రెండు రోజుల్లోనే పూర్తి చేస్తున్నట్లు సమాచారం. చిత్రీకరణను వేగంగా పూర్తి చేయడమే కాకుండా.. సన్నివేశాల నాణ్యత విషయంలోనూ ఎలాంటి రాజీ పడటం లేదని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రణాళికలో ఉన్న సమయానికి సగంలోనే చిత్రీకరణ పూర్తవుతున్నప్పటికీ.. సన్నివేశాల రూపకల్పన, నటీనటుల ప్రదర్శన, చిత్రీకరణ నాణ్యత, భారీ యాక్షన్ సన్నివేశాల విషయంలో దర్శకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో తక్కువ సమయంలో ఎక్కువ నాణ్యమైన చిత్రీకరణ పూర్తి చేయడం ద్వారా అశ్వత్ మారిముత్తు తన పని తీరుతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.ఇదే వేగాన్ని కొనసాగిస్తే 'ధర్మన్' చిత్రీకరణ అనుకున్న సమయానికంటే ముందుగానే పూర్తయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# మణిరత్నం ప్రేమకథలో విజయ్ సేతుపతి!



దిగ్గజ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న తదుపరి చిత్రంపై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వైవిధ్యమైన కథలను తనదైన శైలిలో తెరకెక్కించే మణిరత్నం.. ఈసారి మరోసారి ప్రేమకథ వైపు అడుగులు వేసినట్లు తెలుస్తోంది. విజయ్ సేతుపతి, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన తొలి దృశ్యాల వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. విడుదలైన తొలి దృశ్యాల వీడియోలో కోల్‌కతా నగరాన్ని ప్రధానంగా చూపించారు. నగరంలోని రంగురం గుల వీధులు, రద్దీగా ఉండే ప్రాంతాలు, స్థానిక రైళ్లు, అక్కడి జీవనశైలి, సాంస్కృతిక వాతావరణాన్ని దర్శకుడు మణిర త్నం తనదైన దృశ్య భాషలో ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. ప్రేమకథకు కోల్‌కతా నేపథ్యాన్ని ఎంచుకోవడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. గతంలో మణిరత్నం తెరకెక్కిం చిన పలు చిత్రాల్లో ప్రేమ, భావోద్వేగాలకు ప్రత్యేక స్థానం ఉండేది. ఈ నేపథ్యంలో కొత్త చిత్రం కూడా ఆయన మార్క్‌కు దగ్గరగా ఉండబోతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విజయ్ సేతుపతి, సాయి పల్లవి వంటి ప్రతిభావంతులైన నటులు ప్రధాన పాత్రల్లో కనిపించడంతో కథలో భావోద్వేగానికి, నటనకు పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. కోల్‌కతా నేపథ్యం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



# మోహన్‌లాల్‌తో భాగ్యశ్రీ బోర్సే!

హైదరాబాద్, సెప్టెంబర్ 05 :

ఈ ఏడాది టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్న చిత్రాల్లో 'లెనిన్' కూడా ఒకటిగా నిలిచింది. అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ చిత్రం ఇద్దరి కెరీర్‌లోనూ కీలకంగా మారింది. ముఖ్యంగా భాగ్యశ్రీ తన అందం, నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'లెనిన్' తర్వాత ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు వస్తాయని భావిస్తున్న సమయంలోనే మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కింది. మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న భారీ చిత్రం 'ఆపరేషన్ గంగ'లో భాగ్యశ్రీ బోర్సే కీలక పాత్రలో నటించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాతో ఆమె మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటికే 'లెనిన్'తో తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న భాగ్యశ్రీ.. ఇప్పుడు మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం దక్కించుకోవడంతో ఆమె కెరీర్‌లో ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా మారనుంది. అయితే 'ఆపరేషన్ గంగ'లో భాగ్యశ్రీ పోషించనున్న పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను చిత్రబృందం వెల్లడించలేదు. దీంతో ఆమె పాత్ర కథలో ఎంత కీలకంగా ఉండబోతోంది? మోహన్‌లాల్‌తో ఆమెకు ఎలాంటి సన్నివేశాలు ఉండనున్నాయి? ఆమె పాత్ర కథను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లనుంది? అనే విషయాలపై ఆసక్తి నెలకొంది. సినిమా విడుదలకు ముందు పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# వైష్ణవి చైతన్య ఎపిక్ మూమెంట్!



'బేబీ' సినిమాతో ఒక్కసారిగా యువతలో భారీ గుర్తింపు తెచ్చుకున్న నటి వైష్ణవి చైతన్య.. ప్రస్తుతం వరుస అవకాశాలతో దూసుకెళ్తోంది. ఆనంద్ దేవరకొండతో కలిసి 'బేబీ'లో నటించి విజయాన్ని అందుకున్న ఈ జోడీ.. ఇప్పుడు 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. '90ల మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆదిత్య హాసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో వైష్ణవి తన కెరీర్‌లో ఎదుర్కొన్న ఆసక్తికర అనుభవాలను పంచుకుంది. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్న వైష్ణవి.. అప్పట్లో కొందరు తనను అడిగిన మాటలు ఎంతో బాధపెట్టాయని తెలిపింది. "నిన్ను ఎవరు గుర్తుపడతారు? గూగుల్‌లో నీ పేరు కొడితే నీ గురించి ఏమైనా వస్తుందా?" అంటూ ఒకప్పుడు తనను ప్రశ్నించారని చెప్పింది. ఆ మాటలు తనను తీవ్రంగా బాధించాయని, అయితే వాటినే స్ఫూర్తిగా తీసుకుని తనను తాను నిరూపించుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది.ఆ సమయంలో ఎదురైన అవమానాన్ని విజయంగా మార్చుకోవాలనే పట్టుదలతో ముందుకు సాగినట్లు వైష్ణవి తెలిపింది.



# అవికా గోర్ సీన్‌కు నో చెప్పడంతో..

హైదరాబాద్, సెప్టెంబర్ 05 :

ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎదురైన ఆసక్తికర అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా తాను నిర్మించిన 'మేము వయసుకు వచ్చాం', 'నేను లోకల్', 'సినిమా చూపిస్తా మామ' వంటి చిత్రాల నిర్మాణం వెనుక జరిగిన విషయాలను ఆయన గుర్తుచేసుకున్నారు. నటీనటుల ఎంపిక నుంచి కథలో మార్పుల వరకు పలు ఆసక్తికర అంశాలను వెల్లడించారు. 'సినిమా చూపిస్తా మామ' నిర్మాణ సమయంలో అవికా గోర్ విషయంలో ఎదురైన పరిస్థితిని బెక్కం వేణుగోపాల్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. సినిమాలో కథానాయిక పాత్రకు సంబంధించిన ఓ కీలకమైన అంశం ఇంటర్వెల్ సమయంలో వస్తుందని.. ఆ సన్నివేశంలో హీరోయిన్ గర్భవతి అవుతుందని తెలిపారు. అయితే ఆ సన్నివేశంలో నటించేందుకు అవికా గోర్ అంగీకరించలేదని చెప్పారు. ఆ సన్నివేశం చేయనంటే చేయనని అవికా గోర్ స్పష్టంగా చెప్పడంతో.. కథను మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని నిర్మాత వెల్లడించారు. కథలో మార్పులు చేస్తేనే తాను నటిస్తానని ఆమె చెప్పినట్లు తెలిపారు.

# వెంకటేశ్-కల్యాణ్‌రామ్‌కు లీకుల బెడద!

హైదరాబాద్, సెప్టెంబర్ 05 :

విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న క్రేజీ మల్టీస్టారర్ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ రావిపూడి సినిమాలకు ఉండే వినోదం, హాస్యం, కుటుంబ భావోద్వేగాలకు తోడు ఇద్దరు అగ్ర కథానాయకులు కలిసి నటిస్తుండటంతో ఈ చిత్రంపై మొదటి నుంచే ఆసక్తి పెరిగింది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. షూటింగ్ శరవేగంగా కొనసాగుతున్న సమయంలోనే చిత్రబృందానికి కొత్త సమస్య ఎదురైనట్లు తెలుస్తోంది. సినిమాకు సంబంధించిన కొన్ని చిత్రీకరణ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లోకి లీక్ కావడంతో అభిమానుల్లో చర్చ మొదలైంది. తాజాగా పాట చిత్రీకరణకు సంబంధించిన కొన్ని దృశ్యాలు బయటకు వచ్చినట్లు సమాచారం. దీంతో సినిమా చిత్రీకరణలో భద్రతా చర్యలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ మైసూరులో జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో వెంకటేశ్, కల్యాణ్‌రామ్‌తో పాటు కథానాయికలు కీర్తి సురేశ్, కృతి శెట్టి కూడా పాల్గొంటున్నట్లు సమాచారం. తాజాగా ఈ నలుగురూ కలిసి ఓ పాట చిత్రీకరణలో పాల్గొన్న సమయంలో తీసిన కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లోకి చేరినట్లు తెలుస్తోంది. లీకైన దృశ్యాలను పరిశీలిస్తే వెంకటేశ్, కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి ఒకే పాటలో కలిసి కనిపించనున్నట్లు తెలుస్తోంది.




"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467